డీపీవో సాయిబాబా సస్పెన్షన్

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబాపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈమేరకు పంచాయతీరాజ్ డైరెక్టర్ శ్రీజన శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. పంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీపీవోపై చర్యలు తీసుకోవాలాని కలెక్టర్ ప్రావీణ్య ప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు సమాచారం. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం అనారోగ్యం అంటూ పలుమార్లు సెలవు పెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని కలెక్టర్ పేర్కొన్నట్టు తెలిసింది.



ఆకాశం నుదుట సింధూరం..

ఆకాశం నుదుట కుంకుమ బొట్టు పెట్టినట్లు కనిపిస్తున్న ఈ దృశ్యం రామాయంపేటలో శుక్రవారం సాయంత్రం కనువిందు చేసింది. మబ్బుల నీడన తెల్లటి ఆకాశంలో ఎర్రటి కుంకుమ తిలకంలా.. ప్రకృతి కాంత నుదుటన సింధూరం దిద్దినట్లున్న ఈ దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బంధించింది.

-రామయంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి)

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి



సంగారెడ్డి టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ నెల 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం ఏర్పాట్లను టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు గ్లోబల్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఫ్యూచర్‌సిటీలో గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెయ్యిమందికి పైగా గ్లోబల్ డెలిగేట్స్, 500 మందికి పైగా కంపెనీ ప్రతినిధులు హాజరుకానుండటంతో వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను సూచించారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ ఎండీ శశాంక్, సీఈ రవికుమార్, ఈడీ పవన్, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, పరిశ్రమలశాఖ అధికారులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న నిర్మలా జగ్గారెడ్డి



ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న నిర్మలా జగ్గారెడ్డి

టార్గెట్ ఉపసర్పంచ్

సర్పంచ్‌కు రిజర్వేషన్ అనుకూలించని గ్రామాల్లో ఇదే హాట్ సీటు

చెక్‌పవర్‌తోపాటు పంచాయతీలో రెండో స్థానం

వార్డు సభ్యులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు


పోటీలో మండలస్థాయి నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు

సర్పంచ్ మహిళా రిజర్వేషన్ ఉన్నచోట డిమాండ్ ఎక్కువ

భార్యలను పోటీకి నిలిపి..

ఉపసర్పంచ్ బరిలో దిగిన భర్తలు

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ నెల 11న తొలివిడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పల్లెలన్నీ అభ్యర్థుల ప్రచారంతో మార్మోగుతున్నాయి. ఏడేళ్ల తర్వాత నిర్వహిస్తున్న ఈ ఎన్నికలను అభ్యర్థులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రెండేళ్లుగా వాయిదా పడుతూ రావడంతో నిరాశతో ఉన్న వారంతా తమ సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అయితే సర్పంచ్ పదవికి ఎంతైతే పోటీ నెలకొన్నదో అదేస్థాయిలో ఉపసర్పంచ్ పదవికీ నువ్వానేనా అంటున్న పరిస్థితి ప్రస్తుతం గ్రామాల్లో కనిపిస్తోంది. ఉపసర్పంచ్ పదవి సైతం నేడు హాట్‌సీటుగా మారిందంటే అతిశయోక్తికాదు.



సంగారెడ్డి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి మెదక్ జిల్లాలోని గ్రామాల్లో రాజకీయం రసవత్తరంగా మారింది. సర్పంచ్ అభ్యర్థులు ఒకవైపు.. వార్డుల బరిలో ఉన్న అభ్యర్థులు మరోవైపు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 613 గ్రామాలు, మెదక్ జిల్లాలో 492, సిద్దిపేట జిల్లాలో 508 గ్రామపంచాయతీలు ఉండగా ఇప్పటికే సుమారు 50 గ్రామాలు ఏకగ్రీవ ఖాతాల్లో పడ్డాయి. ఇదిలా ఉంటే 80 శాతం గ్రామాల్లో నువ్వానేనా అన్నట్లుగానే తీవ్రమైన పోటీ కనిపిస్తోంది. మిగితాచోట్ల వన్‌సైడ్ టాక్ వినిపిస్తోంది. సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్‌గా ఎవరు ఎన్నికయ్యే అవకాశం ఉందోననే ఆసక్తి ప్రజల్లో ఉత్కంఠను కలిగిస్తోంది.

ఉపసర్పంచ్ కోసం ఉపాయం

- కంది మండలం ఎద్దుమైలారం మాజీ సర్పంచ్ కాసాల మల్లారెడ్డి ఉపసర్పంచ్ పదవి కోసం ఆ గ్రామంలోని 14వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్నారు.
- అందోల్ మండలం చందంపేట గ్రామం బీసీలకు రిజర్వ్ కావడంతో తాజా మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వార్డు సభ్యుడిగా

మిగతా 7వ పేజీలో

పేరు.. పవర్ ఉన్న పదవి

గ్రామంలో ప్రథమ పౌరుడిగా సర్పంచ్‌ను సంబోధిస్తారు. ఇక రెండో పెద్ద పదవిగా ఉప సర్పంచ్‌ను గుర్తిస్తారు. సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్‌కు సైతం చెక్‌పవర్ ఉంటుంది. ఆర్థిక విషయాల్లో ఈ ఇద్దరికీ అధికారాన్ని కల్పించారు. సర్పంచ్ ఇతర ప్రాంతాలకు వెళ్లినా, సస్పెన్షన్‌లో ఉన్నా, ఇంకేదైనా కారణం చేత లేకున్నా ఉపసర్పంచ్‌ను ఇన్‌చార్జిగా పరిగణిస్తారు. అందుకే ఈ పదవికి పేరుతోపాటు పవర్ కూడా కల్పించబడింది. ఈక్రమంలోనే ముఖ్యనేతలు తమకు రిజర్వేషన్ అనుకూలించకుంటే ఉపసర్పంచ్ పదవిని టార్గెట్ చేస్తున్నారు. వార్డు సభ్యుడిగా బరిలోకి దిగి తమ టార్గెట్ దిశగా పావులు కదుపుతున్నారు. భవిష్యత్తు రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలంటే ఉపసర్పంచ్ పదవి వారధిగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఇవన్నీ వెసులుబాట్లు ఉన్నందునే మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మండల స్థాయి నేతలంతా వార్డు సభ్యుల రేసులో ఉన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మెదక్ అదనపు ఎస్పీ మహేందర్

మహిళలపై డిజిటల్ హింసను

అడ్డుకుందాం

ప్రతీ విద్యార్థి మరో ముగ్గురికి అవగాహన కల్పించాలి

మెదక్ అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహిళలపై జరుగుతున్న డిజిటల్ హింసను అరికట్టడానికి ప్రతీ ఒక్కరు ముందుకురావాలని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ ఆదేశాలమేరకు శుక్రవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ హింస నిర్మూలన థీమ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ హింసను నివారించడంలో చట్టపరమైన అవగాహనతోపాటు జాగ్రత్తలు అవసరమన్నారు. ఆన్‌లైన్‌లో ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఆన్‌లైన్, సోషల్‌మీడియాలో వేధింపులు, సైబర్ మోసాలు, లైంగిక దోపీడీ, అసభ్యకర కంటెంట్ ప్రాచుర్యం, ట్రాకింగ్, ఫొటో మార్ఫింగ్, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం, డిజిటల్ బ్లాక్‌మెయిల్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. డిజిటల్ హింసపై ప్రతీ విద్యార్థి మరో ముగ్గురికి అవగాహన కల్పించాలి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైబర్ క్రైం డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, పట్టణ ఎస్ఐ అమర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు

పటిష్ట బందోబస్తు

77 కేసులు... రూ. 4.3లక్షల విలువైన మద్యం స్వాధీనం

సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్



ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో మూడు దశల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఇందుకోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేశామన్నారు. ఎన్నికల్లో ప్రభావితం చేసే డబ్బు, మద్యం, అక్రమ రవాణా జరుగకుండా అంతర్ జిల్లా, అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేశామని పేర్కొన్నారు. అసాంఘికశక్తులు, గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన హిస్టరీ షీటర్లను సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

నగదు, మద్యం సీజ్

జిల్లాలోని మాడ్గి, హుసెల్లి, మోర్గిలో ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల్లో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, రూ.4.3లక్షల విలువైన 646 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. జిల్లాలో 912 కేసుల్లో సంబంధం ఉన్న 1,080 మందిని బైండోవర్ చేశామని పేర్కొన్నారు.

రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని ఎస్పీ సూచించారు. ఒకవేళ అత్యవసర సందర్భంలో నగదు తీసుకెళ్తే అందుకు తగిన రశీదు, ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. రూ. 10లక్షల కంటే ఎక్కువ డబ్బు ఉన్నట్లయితే ఇన్‌కమ్ టాక్స్ అధికారులకు అప్పగిస్తామన్నారు.

ప్రలోభాలకు గురికావొద్దు

స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఎలాంటటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటేయాలని ఎస్పీ కోరారు. ఎన్నికలను ప్రభావంతం చేసే డబ్బు, మద్యం, ఇతర క్రీడా సామగ్రి వంటివి పంపిణీ చేసినా, ఓటర్లను ప్రలోభపెట్టినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



నర్సాపూర్‌లో నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న భారతీ లక్‌పత్‌నాయక్

నామినేషన్ కేంద్రాల్లో

అధికారుల పరిశీలన

అధికారులకు సూచనలు.. ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు

నర్సాపూర్/కౌడిపల్లి/శివ్వంపేట/కొల్చారం/కల్హేర్/నారాయణఖేడ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూడో విడత నామినేషన్ల ప్రక్రియను ఉన్నతాధికారులు పరిశీలించారు. నర్సాపూర్, కౌడిపల్లి, శివ్వంపేట మండల కేంద్రాల్లో నామినేషన్ కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు భారతీ లక్‌పత్ నాయక్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆమె వెంట ఆర్డీవో, ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఉన్నారు. కొల్చారంలో నామినేషన్ కేంద్రాన్ని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పాపన్నపేటలో ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో స్నేహపూర్వక పోటీతత్వంతో మెలగాలని సూచించారు. ప్రతీ పోలింగ్ సెంటర్ వద్ద అత్యవసర చికిత్స విభాగం తప్పనిసరిగా ఉండాలని మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశమై సూచనలు చేశారు. నారాయణఖేడ్ డివిజన్‌లో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల తీరును జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీకరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు.

పల్లెలో 'సోషల్' వార్

గ్రామాల్లో సామాజిక మాధ్యమాల ద్వారా జోరుగా ప్రచారం

ప్రత్యర్థులపై పోస్టులు, కామెంట్లు.. రగులుతున్న రాజకీయ వేడి

వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విస్తృత ప్రచారం

అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రత్యేక పాటలు, వీడియో రీల్స్ పోస్టింగ్

7

ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

సౌకర్యం కల్పించాలి

మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

7

రాత్రి వరకూ రద్దీ

ముగిసిన మూడో విడత నామినేషన్లు

చివరి రోజు కేంద్రాల వద్ద సందడి

ఐదు గంటలు దాటినా అభ్యర్థుల బారులు

టోకెన్లు జారీ చేసి నామినేషన్ల స్వీకరణ

అరకొర ఏర్పాట్లతో తప్పని ఇబ్బందులు



మెదక్ జిల్లా శివ్వంపేటలో నామినేషన్ దాఖలు చేయడానికి క్యూలైన్‌లో ఉన్న అభ్యర్థులు

నారాయణఖేడ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూడో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు దాఖలు చేయడానికి చివరిరోజు శుక్రవారం నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ డివిజన్‌లోని ఏడు మండలాలతో పాటు జహీరాబాద్ డివిజన్‌లోని న్యాల్‌కల్ మండలాల్లోని పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలను నిర్వహించనున్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల వరకూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. నిజాంపేట

మిగతా 8వ పేజీలో

మండలం	సర్పంచ్‌లు	నామినేషన్లు	వార్డులు	నామినేషన్లు
నారాయణఖేడ్	47	185	394	749
కంగ్టి	33	180	280	620
మనూరు	22	70	184	320
నాగల్‌గిద్ద	33	258	---	---
కల్హేర్	15	66	134	264
సిర్గాపూర్	28	70	226	270
నిజాంపేట	18	152	---	---
న్యాల్‌కల్	38	332	---	---



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ

పరిశోధనాత్మక విద్యను ప్రోత్సహించాలి

మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

ముగిసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

మెదక్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం వైపు పోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలు ప్రదర్శనలతో బయటపడతాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రాజెక్టులను ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లాస్థాయి ప్రదర్శనలో 21 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 425 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఇందులో సీనియర్ విభాగంలో 7, జూనియర్ విభాగంలో 7, ఇన్‌స్పైర్ విభాగంలో 5, ఒక టీచర్స్ ఎగ్జిబిట్, ఒక సెమినర్ (మొత్తం 21) రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ఉత్తమ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, డీఈవో విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నిర్వహణ కమిటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పుడు అక్రమం.. ఇప్పుడు సక్రమం..

● వివాదాస్పద భూముల్లో కబ్జాలు?



వివాదాస్పద భూమిలోని కంటైనర్‌ను తొలగిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రామచంద్రాపురం మండల పరిధిలోని కొల్లూరు భూముల్లో కబ్జాదారులు కబ్జాకు తెగబడుతున్నారు. కోర్టు పరిధిలో ఇవి వ్యవసాయ భూములా? లేక ప్లాట్లా అనే విషయమై ఇంకా వాగ్వాదాలు జరుతున్నాయి. ఎవరి భూమి ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెల కొంది. ఇలాంటి సమయంలో కొందరు వ్యక్తులు ఎక్కడ పడితే అక్కడ కబ్జాచేయడం చర్చాంశనీయంగా మారింది.

భూములు ఆక్రమించడానికి యత్నిస్తే కఠిన చర్యలు

15 రోజుల క్రితం కొందరు వ్యక్తులు లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ మంటూ కొల్లూరులోని వివాదస్పద సర్వే నంబరు 188/ఎ లో కబ్జాతీసుకున్నారు. భారీగా ప్రవేటు వ్యక్తులు వచ్చి భూమి కబ్జాకు యత్నించారు. ఈ విషయంలో ఫిర్యాదులు అందుకున్న కొల్లూరు పోలీసులు అక్కడికి చేరుకుని అక్కడున్న వారిని చెదర గొట్టారు. అక్కడున్న కంటైనర్ను కొల్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణకు తరలించారు. ప్లాట్ ఓనర్స్ భూములు ఆక్ర మించడానికి యత్నిస్తే కఠిన చర్యలు తప్పవంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. భూమికి సంబంధించిన పత్రాలు ఉంటే చూపాలని లేని పక్షంలో వివాదస్పద భూముల వద్దకు రావద్దంటూ పోలీసులు హెచ్చరించారు.

వారం క్రితం..

వారం రోజుల క్రితం ఇదే స్థలంలోకి తిరిగి కొందరు వ్యక్తులు బౌన్సర్లతో కలిసి కబ్జాలోకి వచ్చారు. ఏ అదృశ్య శక్తి వీరి వెనుకాల పనిచేస్తుందో తెలియదు కాని కబ్జా తీసుకున్న భూమి చుట్టూ రేకులతో చుట్టూ కంచె, గేటు ఏర్పాటు చేసుకున్నారు. 15 రోజుల క్రితం లేని పత్రాలు ఇప్పుడు ఎలా పుట్టుకొచ్చాయంటూ స్థానికంగా చర్చ నడుస్తుంది.

సుబ్బారెడ్డిపై కేసు నమోదు..

ఈ వివాదంలో మారెళ్లపెంచల సుబ్బారెడ్డి అనే వ్యక్తి, మీసరా ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సంస్థలపై కొల్లూరు పోలీసులు నవంబరు 29న కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా ఇతరుల భూమిలోకి చొరబడ్డారని కొల్లూరు ప్లాట్ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులు టి.శ్రీనివాస్‌రావు, బీవీ స్వదేశ్‌ల ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.



కోహెడలో పోలీసులకు పట్టుబడిన మద్యం

మద్యం పట్టివేత

బెల్టుషాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

రాయపోల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ ఇంటిపై పోలీసులు దాడి చేసి మద్యం పట్టుకున్నారు. రాయపోల్ ఎస్సై మానస తెలిపిన వివరాల ప్రకారం.. రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన బాణాపురం నర్సింలు అక్రమంగా ఇంటిలో మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు ఇంటిపై దాడి చేసి 90 ఐబీ విస్కీ క్వార్టర్లు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుకున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం

సిద్దిపేట రూరల్: ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సిద్ధించేసిన మద్యాన్ని రూరల్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం గురువారం రాత్రి పట్టుకున్నట్లు సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కేసు వివరాలు వెల్లడించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో తౌటి సత్యనారాణ తన ఇంట్లో సర్పంచ్ అభ్యర్థి తౌటి తిరుపతి తరుపున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తన అనుచరులతో మ్యదం పంపిణీకి సిద్ధం చేశారు. రూరల్ ఫ్లైయిగ్ స్కాడ్ టీం మహ్మద్ రఫీ, కానిస్టేబుల్ ప్రేమ్ కుమార్‌లు వెళ్లి దాడి చేయగా సత్యనారాయణతో పాటు అనుచరుల వద్ద లభించిన 29 మద్యం బీరు బాటిళ్లు, తినుపదార్థాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

12 లీటర్ల మద్యం పట్టివేత

మిరుదొడ్డి: ఎవరైనా సరే గ్రామాల్లో అక్రమంగా బెల్టుషాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మిరుదొడ్డి ఎస్సై సమత హెచ్చరించారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన గరిపల్లి లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంట్లో 12లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు.

● ముగ్గురిపై కేసు

కోహెడ : ఎన్నికల నియమాలి ఉల్లంఘించిన ముగ్గురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. అభిలాష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. షైనపల్లి గ్రామానికి చెందిన కథేర శ్రీనివాస్ అనే యువకుడి తల్లి గ్రామంలో 4వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్నారు. తన తల్లికి మద్దతుగా ఓట్లు పొందడానికి ఇదే గ్రామానికి చెందిన పుప్పాల రమేష్, ఎట్టబోయిన శ్రీకాంత్‌తో కలిసి టీఎస్ 36 ఎం 1530 ద్విచక్ర వాహనంపై మద్యం తీసుకువస్తున్నారు. అనుమతి లేకుండా మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారు. కోహెడ శివారులో తెల్లవారుజామున పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వారిపై పంచాయతీరాజ్, ఎక్సైజ్ చట్ట ప్రకారం ఎన్నికల నియామావళి ఉల్లంఘన చట్టాల క్రింద పలు సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

హైవేపై పోలీస్, విజిలెన్స్ అధికారుల తనిఖీలు

తూప్రాన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా రవాణా చేస్తున్న 300.90 క్వింటాళ్ల రేషన్ బియ్యం శుక్రవారం పట్టుకున్నట్లు రాష్ట్ర విజిలెన్స్ డీఎస్పీ రమేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తూప్రాన్ పట్టణ పరిధి హైవే 44పై టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు తూప్రాన్ ఎస్సై శివానందం, విజిలెన్స్ సీఐ ప్రభాకర్, సివిల్ సప్లయ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహులుతో కలిసి తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నుంచి గుజరాత్ రాష్ట్రానికి లారీ (జీజే 12 బీటీ 9810)లో పీడీఎస్ సన్న బియ్యం రవాణా చేస్తున్నట్లు వివరించారు. లారీ డ్రైవర్ గుజరాత్ రాష్ట్రానికి చెందిన రాజేశ్‌ను అదుపులోకి తీసుకొని రేషన్ బియ్యం తూకం వేయగా 300.90 క్వింటాళ్లు ఉన్నట్లు పేర్కొన్నారు. లారీలో అక్రమంగా తరలిస్తున్న 300.90 క్వింటాళ్ల రేషన్ బియ్యం తూప్రాన్ పౌరసరఫరాల గోదాంలో నిలువ చేసినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ రాజేశ్ లపై తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డీఎస్పీ రమేష్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాలశాఖ ఇన్‌స్పెక్టర్ నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం వివరించారు. గురువారం రోజు 285.70 క్వింటాళ్ల రేషన్ బియ్యం, గతనెల 12న 378.70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. నెల రోజుల్లోనే మూడు లారీల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి.

14 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

రామచంద్రాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరం నుంచి కర్ణాటకలోని బీదర్‌కు తరలిస్తున్న పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్‌ను కొల్లూరు పోలీసులు పట్టుకున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని పేదలు, కొందరు డీలర్ల నుంచి సేకరించిన 14టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని పోలీసులు గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు డీసీఎం డ్రైవర్ సయ్యద్ రసూల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. శుక్రవారం ఈ బియ్యాన్ని పటాన్‌చెరు డీఎస్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ఎల్‌కేజీ విద్యార్థిని కొట్టిన టీచర్



టిచర్ కొట్టడంతో గాయపడిన ప్రవస్తి

కొడిపల్లి, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి) విద్యార్థి హోం వర్కు చేయలేదని ప్రైవేటు పాఠశాల టీచర్ విచక్షణ రహితంగా కొట్టడంతో వీపు నల్లగా మారి పోయింది. ఈ సంఘటన శుక్రవారం మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట ఎస్ఆర్ పాఠశాలలో జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తలారి ప్రవస్తి వెంకట్రావ్ పేటలోని ఎస్అర్ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతుంది. ఇదే క్రమంలో శుక్రవారం పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చిన బాలిక తనను సుమిత్ర అను టీచర్ హోం వర్కు చేయలేదని కర్రతో వీపు పై కొట్టిందని ఏడుస్తూ తెలపడంతో గాయాలు చూసిన తల్లిదండ్రులు ఆసుపత్రిలో చూపించిన అనంతరం స్థానిక పోలిస్ స్టేషన్‌లో టీచర్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లడుతూ విద్యార్థిని ఇష్టాను సారంగా వీపుపై దాడి చేసిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోని పాఠశాల అనుమతులు రద్దు చేయాలని అన్నారు.

మొసళ్లు పట్టుకునేందుకు పటిష్ఠ చర్యలు

● చెరువులో వలల ఏర్పాటు

● ఊర చెరువును పరిశీలించిన జిల్లా అటవీశాఖ అధికారి

చేగుంట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మొసళ్ల బారి నుంచి ప్రజలకు విముక్తి కలిగిస్తామని జిల్లా అటవీశాఖ అధికారి జోజో స్పష్టం చేశారు. ఇందుకోసం తాము వలలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చేగుంట మండల పరిధి వడియారం పెద్ద చెరువులో రెండు మాసాల క్రితం నాటి వరదలకు రెండు మొసళ్లు వచ్చి చేరాయి. అవి గుర్తించిన నాటి నుంచి మత్స్యకారులు గ్రామస్తులు ఆ వైపున వెళ్లేందుకే జంకుతున్నారు. దీంతో శుక్రవారం నాడు అటవీశాఖ అధికారి తన సిబ్బందితో చెరువు వద్దకు చేరుకొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఆయన చెరువును పరిశీలించిన మీదట త్వరలోనే వీటిని పట్టుకొని తీరుతామన్నారు. ఆయన వెంట తూప్రాన్ ఎఫ్ఆర్ఓ అంబర్ సింగ్, సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, బీట్ ఆఫీసర్ రవికుమార్, గ్రామస్తులు మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు

హుస్నాబాద్‌రూరల్/గజ్వేల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): 51వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు మర్కుక్ మండలం దామరకుంట బీఆర్ఎస్ నాయకులు కృష్ణయాదవ్ క్రీడాదుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కబడ్డీ క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ప్రకటించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ మాట్లాడుతూ.. మహాబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 6, 7తేదీల్లో జరుగుతున్న 51వ రాష్ట్రస్థాయి బాలుర కబడ్డీ పోటీలకు జిల్లా కబడ్డీ జట్టు బయలుదేరి వెళ్తుందన్నారు.

ఎంపికైన హుస్నాబాద్ యువకులు

ఈనెల 5 నుంచి 7 వరకు మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న 51వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలకు హుస్నాబాద్ యువకులు ఎంపికైనట్లు కోచ్ మడక కృష్ణ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో హుస్నాబాద్‌కు చెందిన యువకులు గడిపె సిద్ధు, నన్నె సాయి ప్రణయ్, గూళ్ల రణిల్, గూళ్ల అభిలాష్‌లు తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా జట్టు తరుపున ఈ యువకులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని జిల్లా కబడ్డి అసోసియేషన్ సెకరేటరీ శివకుమార్ తెలిపారు. ఈ యువకులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, డివైఎస్‌వో జంగపల్లి వెంకటనర్సయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌గుప్తా, అంతర్జాతీయ క్రీడాకారుడు గంగాధరి మల్లేశం, తదితరులు అభినందించారు.

రెండు మట్టి టిప్పర్లు పట్టివేత

తూప్రాన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి సమయంలో అనుమతుల్లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు మట్టి టిప్పర్లను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి తూప్రాన్ పట్టణ పరిధి బ్రాహ్మణపల్లి శివారులో చోటు చేసుకుంది. తూప్రాన్ పట్టణ పరిధిలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నట్లు సమాచారంతో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ ఆదేశాలతో పోలీసులు దాడులు చేశారు. ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను పోలీసులు పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

కేబుల్ వైర్లు చోరీ

సిద్దిపేట రూరల్,డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని దొంగలు వ్యవసాయ బోరు బావుల వద్ద వైర్లను ఎత్తుకెళ్లిన సంఘటన గురువారం రాత్రి నారాయణరావుపేట మండలం జక్కాపూర్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోడుగు బాలయ్య, గురుజాల రమేష్, ఎర్రం మహిపాల్ కు చెందిన బోరు బావుల వద్ద స్టార్టర్ నుంచి మోటారుకు బిగించిన కేబుల్ వైరును కట్ చేసుకుని ఎత్తుకెళ్లారు. ఉదయం రైతులు వెళ్లే సరికి వైరు కట్ చేసి కనిపించడంతో రైతులు ఇక్కసారిగా కంగుతున్నారు. బోరు మోటారుకు కొత్తగా వైరు బిగించేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని రైతులు వాపోతున్నారు. వెంటనే కేబుల్ దొంగలని పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

తహసీల్దార్ ఎదుట పాత నేరస్థుల బైండోవర్



తహసీల్దార్ కృష్ణ ఎదుట పాత నేరస్థులు

పుల్‌కల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామానికి చెందిన ఆరుగురు పాత నిందితులను పుల్కల్ తహసీల్దార్ కృష్ణ ఎదుట శుక్రవారం బైండోవర్ చేశారు. శివంపేట గ్రామానికి చెందిన బండని రవి, వడ్డె శ్రీకాంత్, గొలుసుల కుమార్, ద్యారంగుల అనిల్, ఉప్పు సాయికుమార్, మక్కని నవీన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని తహసీల్దార్ వద్దకు తీసుకువెళ్లారు. ఈ నెల 14వ తేదీన జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పాత నిందితులను బైండోవర్ చేస్తున్నామని ఎస్సై ఎన్.విశ్వజన్ తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో అకారణంగా గొడవలు, ఘర్షణలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై ఎన్.విశ్వజన్ పేర్కొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

పటాన్‌చెరు డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇటుకబట్టీలో నల్లమట్టిని తొక్కిస్తుండగా ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వరరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రం లువపాడా జిల్లా లక్నా గ్రామానికి చెందిన మితుల్‌రావు (38) ఇంద్రేశం పట్టణం గ్యాస్‌పైపులైన్ సమీపంలోని కిరణ్ అనే వ్యక్తికి చెందిన ఇటుకబట్టీలో పని చేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఇటుకలు తయారుచేయడానికి వినియోగించే నల్లమట్టిని ట్రాక్టర్‌తో తొక్కిస్తుండగా ఒక్కసారిగా బోల్తాపడింది. వేగానికి పొట్టభాగంలో స్టీరింగ్ గుచ్చుకుంది. తలభాగం పూర్తిగా బురదలో కూరుకుపోయింది. తీవ్రంగా గాయపడిన మితుల్‌రావును దగ్గరలో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు భార్య పింకిరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

అల్లాదుర్గం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారి పై ఈ నెల 4న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతు శుక్రవారం మరణించినట్లు స్థానిక ఎస్సై శంకర్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సోహేల్ (28) కుటుంబ సభ్యులతో కలసి సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం మునిగేపల్లి గ్రామానికి కారులో వెళ్తున్న క్రమంలో రాంపూర్ సమీపంలోని పెద్దమ్మ గుడి ఎదురుగల జాతీయరహదారి పై పెద్దశంకరంపేట నుంచి అల్లాదుర్గం వైపు ఎదురుగా రాంగ్‌రూట్‌లో వస్తున్న టాక్టర్ కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కూతురు ఆర్ఫాఫాతిమాతో పాటు సోహెల్‌కు గాయాలు కాగా వారిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా సోహెల్ చికిత్స పొందాడు. మృతుడి తండ్రి సఫీవుద్దీన్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ..



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

వెల్దుర్తి, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మేల్లూరు పంచాయతీ పరిధిలోని పెద్దపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదాపూర్ గ్రామానికి చెందిన దాసరి నర్సమ్మ(38) గత రెండు రోజుల క్రితం ఇంట్లో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం పశువుల కాపరులకు పెద్దపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో కనిపించడంతో గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, వెల్దుర్తి ఎస్సై రాజులు చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

పటాన్‌చెరు డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా అద్దెకుంటున్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా దెగ్లూర్ తాలూకా మనూర్ గ్రామానికి చెందిన అనిల్ (26) ఇస్నాపూర్ పట్టణంలో నివాసం ఉంటూ పాశమైలారం పారిశ్రామికవాడలో పని చేస్తున్నాడు. పక్కగదిలో నివాసం ఉంటున్న స్నేహితులు ధనుంజయ్, రిషిలు అనిల్‌ను భోజనం చేయడానికి పిలుద్దామని డోర్ కొట్టారు. తెరవకపోవడంతో గట్టిగా తోసారు. లోపల ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహం వేలాడుతూ కనిపించింది. మృతదేహాన్ని కిందికి దించి బ్రతికి ఉన్నాడా చూసారు. అప్పటికప్పుడు స్థానికంగా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందారు. అన్న చౌహాన్ సునీల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

పురుగుల మందు తాగి మహిళ..



బొమ్మ నవనీత(ఫైల్)

రాయపోల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఓ వివాహిత మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలి కుటుంబ సభ్యులు, రాయపోల్ ఎస్సై మానస కథనం ప్రకారం.. రాంసాగర్ గ్రామానికి చెందిన బొమ్మ నవనీత వారం రోజుల నుంచి కడుపునొప్పితో బాధపడుతుంది. నొప్పి భరించలేక తీవ్ర మనస్తాపానికి గురై 3వ తేదీన పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆర్వీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందింది. మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఇదిలా ఉండగా తహసీల్దార్ కృష్ణమోహన్ పంచనామా నిర్వహించారు.

రైలు ఎక్కుతూ జారిపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

● అక్కన్నపేట రైల్వేస్టేషన్‌లో ఘటన

రామాయంపేట, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): దాహం తీర్చుకునేందుకు దిగిన ఓ ప్రయాణికుడు రైలు ఎక్కుతూ జారిపడి గాయాల పాలవగా చికిత్స పొందుతూ మృత్యువాత వాతపడ్డాడు.ఘటన రామాయంపేట మండల పరిధి అక్కన్నపేట రైల్వే స్టేషన్లో శుక్రవారం జరిగింది.ఉత్తరప్రదేశ్ చెందిన లాలన్(31) దేవగిరి ఎక్స్‌ప్రెస్ లో సికింద్రాబాద్ వెళ్తున్నాడు.ఈ క్రమంలో అతను ఖాళీ బాటిల్ తీసుకొని నీళ్ల కోసం క్రిందికి దిగాడు. పిదప నీళ్ల బాటిల్‌తో రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి ట్రాక్ పై పడిపోయాడు. తలకు బలమైన దెబ్బలు తగలడంతో చికిత్స నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు ఈ మేరకు కామారెడ్డి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం



శ్రావణి (ఫైల్)

శివ్వంపేట, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామంలో ఉన్న అమ్మమ్మ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన శుక్రవారం రత్నాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల వెంకటేశం కూతురు శ్రావణి (19) డిగ్రీ సెకండ్ ఇయర్ పూర్తిచేసుకుని ఇంట్లో టైలరింగ్ చేస్తుంది. గురువారం సాయంత్రం తండ్రి వెంకటేష్ నామినేషన్ వేసే అభ్యర్థికి మద్దతుకు వెళ్లగా శ్రావణి ఇంటి వెనకాల బట్టలు ఉతుకుతున్న తన తల్లితో గ్రామంలోనే ఉన్న అమ్మమ్మ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లింది. రాత్రి అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామంలో ఉన్న వెంకటేశం అత్తగారింటికి ఫోన్ చేయగా ఐదు నిమిషాలు మాత్రమే ఇంట్లో ఉండి వెళ్లిందని చెప్పడంతో చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించకపోవడంతో తండ్రి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.



ఇందిరమ్మ చీరలతో ప్రచారాన్ని నిర్వహించిన అభ్యర్థి

ప్రచారంలో అభ్యర్థులు కొత్త పుంతలు తొక్కుతున్నారు. గజ్వేల్ మండలంలోని శ్రీగిరిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సరికొత్తగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ చీరలు ధరించిన మహిళలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిన ఆయా పథకాలను గూర్చి వారు వివరిస్తూ ముందుకు వెళ్లారు.

- గజ్వేల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి)



నామినేషన్ల వేల ఆటవిడుపు

కొండపాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూడో దశ ఎన్నికల కోసం నామినేషన్లు వేయడానికి చివరి రోజు కావడంతో అన్ని క్లస్టర్లలో శుక్రవారం సందడి నెలకొన్నది. సిద్దిపేట కొండపాకలో నామినేషన్ వేయడం కోసం అభ్యర్థులకు మద్దతుగా వచ్చిన మహిళలు కొండపాక ఉన్నత పాఠశాల వద్ద కూర్చున్నారు. నామినేషన్ల ప్రక్రియ ఆలస్యం అవుతుండగా, ఇదే సమయంలో పాఠశాలలోని విద్యార్థులు కబడ్డీ ఆడుతున్నారు. అది చూసిన పలువురు మహిళలు అక్కడికి వెళ్లి విద్యార్థులతో పాటు కబడ్డీ ఆడి సందడి చేసి కాలక్షేపం చేశారు. చిన్నప్పుడు వారు ఆడిన ఆటలు ఇప్పుడు మళ్లీ ఆడి ఆనందంతో గడిపారు.



విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న మహిళలు

టార్గెట్ ఉపసర్పంచ్

(5వ పేజీ తరువాయి)

నామినేషన్ వేశారు. తన కొడుకుతోనూ నామినేషన్ దాఖలు చేయించారు. ఇద్దరిలో ఎవరో ఒకరికి ఉప సర్పంచ్ పదవి దక్కుతుందని ధీమాతో ఉన్నారు.

● రాయపోల్ మండలం అనాజీపూర్ సర్పంచ్ అభ్యర్థిగా తొగుట లచ్చు రజిత పోటీలో నిలవగా.. ఆమె భర్త తొగుట లచ్చు రవి వార్డు సభ్యుడిగా బరిలో ఉన్నారు. రెండు పదవులు కూడా ఎస్సీ రిజర్వ్ అయ్యాయి.

● మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఎంపీటీసీగా పనిచేసిన కరికె కవిత ప్రస్తుతం 6వ వార్డుసభ్యురాలుగా పోటీలోకి దిగింది. గెలిస్తే ఉపసర్పంచ్ పదవి దక్కుతుందని ఆశిస్తున్నారు.

● కంది మండల పరిధిలోని కవలంపేటలో సర్పంచ్ అభ్యర్థిగా మహ్మద్ యాస్మిన్ బరిలో నిలువగా.. ఆమె భర్త మహ్మద్‌బాబా 8వ వార్డుసభ్యుడిగా పోటీ చేస్తున్నారు.

● రాయపోల్ మండలం బేగంపేట గ్రామ సర్పంచ్ పదవిని బీసీ మహిళకు కేటాయించారు. దీంతో ఇదే గ్రామానికి చెందిన బిజేపీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి వార్డుసభ్యుడిగా పోటీ చేస్తున్నారు.

● కోహెడ మండలంలో మహిళా సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్న కోహెడ, తీగలకుంటపల్లి, శనిగరం, రామచంద్రాపూర్ గ్రామాల్లో ఉపసర్పంచ్ పదవుల కోసం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ముఖ్యనేతలు వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారు.


● పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామంలో 2013లో సర్పంచ్‌గా ఎన్నికైన అనురాధ ప్రస్తుతం ఆ గ్రామంలోని ఒకటో వార్డు బరిలో ఉండగా.. ఆమె భర్త 5వ వార్డు నుండి పోటీ చేస్తున్నారు. అవకాశం కలిసి వస్తే ఉపసర్పంచ్ కావొచ్చని భావిస్తున్నారు.

ఖర్చుకు వెనుకాడకుండా..

ఉపసర్పంచ్ పదవిపై ఫోకస్ పెట్టినవారంతా ఖర్చుకు వెనుకాడట్లేదు. తొలి ఘట్టంగా వార్డు సభ్యుడి పదవిని ఏకగ్రీవం చేసుకోవడంపై దృష్టిపెట్టి ఆ తర్వాత గెలిచే వార్డు సభ్యుల మద్దతు కూడగట్టడానికి పావులు కదుపుతున్నారు. మేజర్ గ్రామాలు, ఆదాయ వనరులు ఉన్న చోట రూ.10 నుంచి రూ.20లక్షలు పెట్టడానికి సైతం సిద్ధంగా ఉంటున్నారు. గత ఎన్నికల్లో కంది, పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఒక్కో వార్డు సభ్యుడికి రూ.3 నుంచి రూ.5లక్షల దాకా అప్పగించి ఉపసర్పంచ్ పదవిని దక్కించుకున్నవారు ఉన్నారు. ఈసారి చాలా గ్రామాల్లో బేరసారాలు నడుస్తున్నాయి. మహిళా సర్పంచ్ అభ్యర్థులు ఉన్నచోట ఉపసర్పంచ్ పదవి దక్కితే అన్నీ తామై వ్యవహరించవచ్చని ఆశలు పెట్టుకున్నారు. అనుకూలంగా ఉండే వార్డుసభ్యులకు ఆర్థిక సహకారం కూడా చేస్తున్నారు. అందుకే ఈ పదవికి డిమాండ్ ఏర్పడింది.

పల్లెలో 'సోషల్' వార్

- గ్రామాల్లో సామాజిక మాధ్యమాల ద్వారా జోరుగా ప్రచారం
- ప్రత్యర్థులపై పోస్టులు, కామెంట్లు.. రగులుతున్న రాజకీయ వేడి
- వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విస్తృత ప్రచారం
- అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రత్యేక పాటలు, వీడియో రీల్స్ పోస్టింగ్



మెదక్ కల్చరల్/సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబరు 5 : ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు పరిమితమైన సామాజిక మాధ్యమాల(సోషల్ మీడియా) ప్రచారం ఇప్పుడు గ్రామ పంచాయతీ పోరులోనూ చొరబడింది. అభ్యర్థులు, వారి మద్దతుదారులు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని సాధారణ ఎన్నికలకు ఏ మాత్రం తీసిపోని విధంగా హామీలు గుప్పిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మైకులు, గోడ రాతలతో హడావుడి చేయకుండా, డిజిటల్ యుగాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిశ్శబ్దంగానే ఎన్నికల వేడిని పెంచుతున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల హడావుడి కనిపిస్తున్నది.

నయా ట్రెండ్.. ఖర్చు లేని ప్రచారం

గతంలో వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ముద్రించి ఇంటింటికీ తిరుగుతూ పంచేవారు. ఇప్పుడు ఎన్నికల నిబంధనల దృష్ట్యా వాటి ఖర్చును తగ్గించుకుంటున్నారు. అభ్యర్థులు 'సోషల్ మీడియా' అనే నయా ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ స్మార్ట్‌ఫోన్లు ఉండటంతో... వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా నేరుగా తమను గెలిపించాలంటూ ప్రచారం చేసే ఫొటోలు, వీడియోలు పంపిస్తున్నారు. తద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా నిశ్శబ్దంగా ప్రచారం సాగిస్తున్నారు.

వార్డులు, కులాలు, యువత, మహిళలు, పెన్షనర్లు, రిటైర్డు ఉద్యోగుల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఇంతకుముందు ఎన్నడూలేని విధంగా ప్రచారం చేస్తున్నారు. ఫేస్‌బుక్ అకౌంట్లు ప్రారంభించి, అందులో సొంత కథనాలు(స్టోరీలు) పెట్టుకుని అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. తమను గెలిపిస్తే నాయకుడిగా కాదని, సేవకుడిగా పని చేస్తామని చెబుతున్నారు. సమస్యలను ఎత్తిచూపుతూ వాటిని పరిష్కరిస్తామని ప్రచారం చేస్తున్నారు. పలు ఏజెన్సీ సంస్థలు సైతం అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్యాకేజీ మాట్లాడుకొని పనిచేయడం మేజర్ గ్రామ పంచాయతీల్లో కనిపిస్తున్నది.

రెబల్ అస్త్రంగా వాట్సాప్

ప్రధాన రాజకీయ పార్టీల మద్దతు ఆశించి భంగపడి రెబల్‌గా రంగంలోకి దిగిన అభ్యర్థులు.. పార్టీలు, నాయకులకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతుండగా, వారి మద్దతుదారులు ఖండిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఈ వాట్సాప్ వార్ పల్లెల్లో చలికాలంలోనూ రాజకీయ వేడిని రగిలిస్తోంది.

యువత, విద్యార్థులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ఎవరికి వారు తమను అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. 'ఓటును నోటుకు అమ్ముకొని గ్రామాభివృద్ధిని పణంగా పెట్టకు.. నిజాయితీపరులకు పట్టం కట్టండి' వంటి సందేశాలను ప్రచారం చేస్తూ, పల్లె పోరును రసవత్తరంగా మారుస్తున్నారు.

పాటలు, రీల్స్ వీడియోలు

సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు ఆడియో, వీడియో రికార్డుల ద్వారా ప్రచారంతో సహా ప్రత్యర్థులపై పోస్టులు, కామెంట్లు పెడుతున్నారు. గ్రామాలకు చేసిన పనులు, అభివృద్ధి, సేవా కార్యక్రమాలు వివరిస్తూ... తమను గెలిపిస్తే రాబోయే కాలంలో చేసే అభివృద్ధిని హామీల రూపంలో వాట్సాప్ గ్రూపుల్లో పెడుతున్నారు. పల్లె ప్రజలను ఆకర్షించేలా పాడించుకొని, వాటికి ఫొటోలు జత చేసి ప్రత్యేక వీడియో రీల్స్‌గా రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. తమ స్నేహితులు, బంధువులు, సన్నిహితుల ద్వారా ఈ రీల్స్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్ స్టేటస్‌లలో అభ్యర్థుల ప్రచారాలే కనిపించడం విశేషం.

ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి

● మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న ఎన్నికల సిబ్బందికి పోస్టల్‌బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులకు కేటాయించిన విధులు, నిర్వహణపై ఆయన తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామం, మండలం వారీగా వివరాలు సేకరించి, సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలన్నారు. మొదటి విడత జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఈనెల 8న మొదటి విడత వారికి, రెండో విడత వారికి 12న, మూడో విడత వారికి 15న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో భుజంగరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, డీపీవో యాదయ్య, డీటీవో వెంకటస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్

నాగల్‌గిద్ద, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నాగల్‌గిద్ద మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన మూడో విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమాహారతి కేంద్రంలోని నామినేషన్ వేసే కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది ఎలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఆమె వెంట స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో ఉన్నారు.



గుర్తుంచుకునేలా

పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల గుర్తును ఓటర్లు ఇట్టే గుర్తుంచుకునేలా వ్యాపారులు బ్యానర్లు, స్టిక్కర్లు, కీ చైన్స్, టీ షర్ట్స్, బ్యాడ్జీలను సిద్ధం చేశారు. మొదటి విడతలో బుధవారం గుర్తుల కేటాయింపుతో వీటికి గిరాకీ పెరిగింది. వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా వాటిని తయారు చేశారు. ఇప్పటికే కొందరు ఆశావాహులు కండువాలు, గుర్తులు, టీ షర్టు ఆర్డర్ ఇస్తున్నారు. తమకు కేటాయించిన గుర్తుతో కండువాలు, టీ షర్టు, బ్యాడ్జీలను ఆర్డర్ చేస్తున్నారు.

- సిద్దిపేట జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్





ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవ

● న్యాయవాదులను నియమిస్తాం
● సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య



కందిలోని సెంట్రల్ జైలు వద్ద న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులు

కంది, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : క్షణికావేశంలో చేసిన తప్పులకు కృంగిపోతున్న ఖైదీల కేసులు పరిష్కరించడానికి ఉచితంగా న్యాయవాదులను నియమిస్తామని సంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికారం సంస్థ కార్యదర్శి బి.సౌజన్య అన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల చైర్మన్‌లు, జిల్లా ప్రధాన న్యాయాధికారి సూచనలతో శుక్రవారం ఆమె కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలు ఆకస్మికంగా సందర్శించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఉన్న బ్యారక్‌లు, గదులు, వంటశాల, బాత్రూంలు, జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. అన్ని ఖైదీలు బ్యారక్‌లు క్షుణ్ణంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూశారు. ఖైదీల కోసం వండే కూరగాయలు, బియ్యం, ఉన్న స్టోర్‌రూమ్‌ని, జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలను జైలులో వసతులు ఎలా ఉన్నాయి, నాణ్యమైన భోజనం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె ఖైదీలతో మాట్లాడుతూ వారికీ సమయానికి బెయిల్స్, ములాఖత్ అందుతున్నాయా అని ఆరా తీశారు. ఖైదీలకు కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఈ తనిఖీలో న్యాయవాదులు, జైలర్ సత్యం, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు

ఖేడ్ విద్యార్థిని ఎంపిక

నారాయణఖేడ్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : ఇటీవల రంగారెడ్డి జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో ఖేడ్‌లోని ఈ తక్షిలా పాఠశాల విద్యార్థిని రాగప్రియ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ శరత్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలు ఈనెల 17 నుంచి జార్ఖండ్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాగప్రియను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.



విద్యార్థినితో ఉపాధ్యాయులు

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

● జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు

పుల్‌కల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక తయారీ సాంకేతికలలో పరిశ్రమ నిపుణుల నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు సూచించారు. చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎంఎస్ఎంఈ-ఈఎస్‌డీపీ ఆన్ యాడిటివ్ మ్యానుఫాక్చరింగ్ 3డీ ప్రింటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ-డీఎఫ్‌వో హైదరాబాద్ అధ్వర్యంలో జేఎన్టీయూహెచ్-టీబీఐ సహకారంతో ఇనిక్సస్ 3డీ టెక్నాలజీ భాగస్వామ్య సంస్థ మద్దతుతో ఆరు వారాలపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈ-డీఎఫ్‌వో అసిస్టెంట్ డైరెక్టర్ జీఎస్ బిస్ట్ శిక్షణ కార్యక్రమాల లక్ష్యాలు, పరిశ్రమలకు అందజేస్తున్న ప్రయోజనాలను వివరించారు. సంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సుమన ప్రియాంక ప్రభుత్వ పరిశ్రమల అభివృద్ధి పథకాలు, నిధుల అవకాశాలను వివరిస్తూ గరిష్ట ప్రయోజనాలు పొందలాని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీఐ డైరెక్టర్ ఎం.ఆశారాణి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విశ్వనాథరాజు, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, మెకానికల్ హెచ్‌వోడీ శైలజ, రజనేష్ తదితరులు పాల్గొన్నారు.



జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావుకు మొక్క అందజేస్తున్న ప్రిన్సిపాల్ విశ్వనాథరాజు

హోంగార్డుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

● సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్
● హోంగార్డులకు క్రీడా పోటీలు

సంగారెడ్డి క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : హోంగార్డులు పోలీసు శాఖలో అంతర్ భాగమేనని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈనెల 6వ తేదీన హోంగార్డ్ రైసింగ్ డే సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం హోంగార్డు సిబ్బందికి క్రీడా పోటీలను జరిపారు. ఈ పోటీలలో క్రికెట్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 100 మీటర్ల పరుగు పందెం, మ్యూజికల్ చైర్, స్పూన్ బాల్ గేమ్ వంటి ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డు రైసింగ్ డే ఈనెల 6వ తేదీన జరుపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సిబ్బంది క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, ఆకట్టుకున్నారని అభినందించారు. క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదం చేయడంతో పాటు ఒత్తిడిని దూరంచేసి, శారీరక దృఢత్వం, సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విధి నిర్వహణలో శ్రద్ధ, క్రమశిక్షణ, సమన్వయం పెంపుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్. రఘునందన్‌రావు, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐలు రామారావ్, డానియెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



క్రీడా పోటీలలో పాల్గొన్న హోంగార్డులు

తాగునీటి కోసం ఇంటికెళ్లాల్సిందే..

- చౌటకూర్ ఉన్నత పాఠశాలలో నీటి సమస్య
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



తాగునీరు తెచ్చుకునేందుకు బాటిళ్లతో ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

పుల్కల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది. పాఠశాల ఆవరణలో రక్షిత మంచినీటి ట్యాంకు ఉన్నప్పటికీ, తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ట్యాంకులో నీళ్ల నింపినా, పంచాయతీ సిబ్బంది ఆ నీటిని పూర్తిగా గ్రామ ప్రజల అవసరాలకు సరఫరా చేయడంతో విద్యార్థులకు తాగునీరు లేకుండా పోయింది. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశాక చేతులు కడుక్కునేందుకు కూడా నీళ్ల అందుబాటులో లేకపోవడంతో, వాటర్ బాటిళ్ల తీసుకుని ఇంటి బాట పట్టారు. మరుగుదొడ్లు, మూత్రశాలల్లో సైతం నీటి కొరతతో తీవ్ర దుర్వాసన వ్యాపించింది. పాఠశాల ఉపాధ్యాయులు కూడా నీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. పాఠశాలకు ప్రత్యేకంగా బోరు తవ్వించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో శంకర్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన స్పందించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో బోరును ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.



అనాథలకు దుప్పట్లు అందజేస్తున్న అయ్యప్ప స్వాములు

అనాథలకు దుప్పట్ల పంపిణీ

నారాయణఖేడ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఖేడ్ మున్సిపల్ పరిధిలోని అనాథలకు అయ్యప్పస్వామి దీక్షాధారులు శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు. అనాథలు రాత్రుల్లో దుకాణాల ముందు నిద్రిస్తూ చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి, వారికి తమ వంతుగా దుప్పట్లను అందజేసినట్లు అయ్యప్ప దీక్షాధారులు నగేశ్, పాండు, సునీల్, ఓంప్రకాశ్ తదితరులు తెలిపారు.



ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

ఈఎస్ఐ కార్మికులకు వేతనాలేవీ?

- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

రామచంద్రాపురం టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం దారుణమని సీఐటీయూ నాయకులు నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో కార్మికులతో కలిసి ఆయన నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మికుల కుటుంబ సభ్యులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. కార్మికులను పట్టించుకోని కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జీతాలతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపులను తక్షణం జరిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సురేశ్, సంతోష, పోచమ్మ, దశరథ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి : కేవీకే



మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త వరప్రసాద్

జహీరాబాద్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి సంవత్సరం రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్త వరప్రసాద్ సూచించారు. శుక్రవారం మండలంలోని దిడిగి గ్రామ శివారులోని కేవీకేలో 12వ ప్రపంచ మట్టి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూసార పరీక్షల వల్ల సాగు చేసిన పంటలకు ఎంత మోతాదులో ఎరువులను వేయాలనే విషయం తెలుస్తుందన్నారు. రసాయన ఎరువులకు బదులుగా రైతులు సేంద్రియ ఎరువులను పంటలకు వాడాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ స్నేహలత, శైలజ, రమేశ్, హేమలత, కైలాష్ రైతులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాటు

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

తూప్రాన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓటర్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్‌లో ఆర్వో, ఏఆర్వోలతో ఆయన సమావేశం నిర్వహించారు. తూప్రాన్ డివిజన్‌లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఎఫ్ఎస్‌టీ బృందాల తనిఖీలో రూ. 36 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి ఉల్లంఘనలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్‌లో సౌకర్యాలు, క్యూలైన్ నిర్వహణ, సహాయక డెస్కులు, వృద్ధులు, దివ్యాంగులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో జయచంద్రారెడ్డి సూచించారు.

- వెల్దుర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వెల్దుర్తిలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో నవీన్‌రెడ్డి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

చెరువును కలుషితం చేసిన పరిశ్రమలపై చర్యలు తీసుకోండి

- ప్రజా భవన్‌లో దోమడుగువాసుల ఫిర్యాదు



వినతి పత్రం సమర్పిస్తున్న దోమడుగువాసులు

గుమ్మడిదల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువులోకి పరిశ్రమలు వర్షపు నీటి మాటున కాలుష్య జలాలను విడుదల చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. దీంతో పంటలు పాడైపోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, గ్రామస్థులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును కలుషితం చేసిన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని దోమడుగు గ్రామస్థులు కోరారు. ఈ మేరకు శుక్రవారం గ్రామ కాలుష్య నియంత్రణ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు. కాలుష్యానికి కారణమైన పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పీసీబీ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డితో తమ బాధను తెలియజేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి నివేదించి తగిన చర్యలకు ఆదేశాలు ఇప్పించేలా చూస్తానని చిన్నారెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు వేడుకలు

జోగిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు వేడుకలను అందోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి నుంచి జోగిపేటకు చేరుకున్న మంత్రి.. మొదటగా హౌసింగ్ బోర్డు కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, హనుమాన్ ఆలయం వద్ద చిట్టిబాబు ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. శ్రీరామా గార్డెన్స్ దామోదర పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఆ తర్వాత, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేశారు. కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినులతో కలిసి దామోదర మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ శేరి జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట ఏఎంసీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, నాయకులు సురేందర్ గౌడ్, ప్రవీణ్, శంకర్, చిట్టిబాబు, రంగ సురేశ్, నాగరాజు, కశికె రాజశేఖర్, పట్లోల్ల రవి, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- నారాయణఖేడ్ : జోగిపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మంత్రిని ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



జోగిపేట : మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- పుల్కల్ : జోగిపేటకు వెళ్తుండగా మంత్రి చౌటకూరులో ఆగడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.
- రాయికోడ్ : రాయికోడ్‌లో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టుకొని సంబురాలు జరుపుకున్నారు.

ఉర్సుకు మోహిజుద్దీన్ దర్గా ముస్తాబు



కోహీర్‌లోని మౌలానా మోహిజోద్దీన్ దర్గా

కోహీర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కోహీర్ మున్సిపల్ పట్టణంలోని హజరత్ సయ్యద్ మౌలానా మోహీయుద్దీన్ దర్గా వద్ద ఈ నెల 8, 9 తేదీల్లో 767వ ఉర్సే షరీఫ్ ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు బండారి ఖదీమీన్, దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 7న రాత్రి సర్కారీ సందల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న జియారత్ హీరామన్ సందల్, 9న చిరాగ్, అదే రోజు సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 8, 9 తేదీల్లో ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన సనమ్ వార్సి, ఫయాజ్ ఖాన్ గాన కచేరీ కళాకారుల చేత కవ్వాలి ఉంటుందన్నారు. అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉర్సు కమిటీ సభ్యులు కోరారు.

కురుమల అభివృద్ధికి అహర్నిశలు కృషి

- కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు బీస గోపాల్



గోపాల్‌ను సన్మానిస్తున్న గ్రామ సంఘ సభ్యులు

పాపన్నపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పాపన్నపేట మండల కురుమల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు బీస గోపాల్ పేర్కొన్నారు. ఆయన జిల్లా కురుమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనందుకు గాను, మిన్‌పూర్ గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు సాహెబ్‌గారి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి అంతగొని గోపాల్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శుక్రవారం వారి సంఘ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించి కురుమల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు మండల కురుమ సంఘం అధ్యక్షులు కర్రోల కృష్ణమూర్తి, కులస్థులు, సభ్యులు పాల్గొన్నారు.

సాయి ఈశ్వరచారి మృతి కలచివేసింది

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



సాయి ఈశ్వరచారి (ఫైల్)

పుల్కల్/జోగిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన సాయి ఈశ్వరచారి మృతి ఎంతగానో కలచివేసిందని అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామంటూ ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి ఆశపెట్టి మొండి చేయి చూపడంతో అసహనానికి గురైన బీసీ యువకుడు సాయి ఈశ్వరచారి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపించారు. పోచారం గ్రామానికి చెందిన యువకుడు బతుకుదెరువు కోసం హైదరాబాద్ నగరానికి వలస వెళ్లాడని గుర్తు చేశారు. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యే అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని తట్టుకోలేకనే ఆఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని క్రాంతికిరణ్ డిమాండ్ చేశారు. సాయి ఈశ్వరచారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మెదక్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సాయి ఈశ్వరచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు పూన రవిచారి డిమాండ్ చేశారు. ఆయన మృతిపై స్వర్ణకార సంఘం ఘన నివాళులర్పించింది.

ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌ను అభినందించిన మంత్రి

రాయికోడ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఏకగ్రీవ సర్పంచును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సన్మానించారు. రాయికోడ్ మండల పరిధిలోని కుసునూరు గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజశేఖర్‌గౌడ్‌ను సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించి, అభినందించారు. ముందుగా రాజశేఖర్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహను గజమాలతో సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, నాయకులు కిష్టాగౌడ్, హనుమాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సంగమేశ్వర్, విజయ్, బస్వరాజ్ తదితరులు ఉన్నారు.



ఇష్టారీతిన అనుమతులిచ్చింది బీఆర్ఎస్సే

- ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

నిరసన తెలుపుతున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

పటాన్‌చెరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే పారిశ్రామిక భూముల్లో ఇష్టారీతిన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరులోని సాకి చెరువుకు అనుకొని ఉన్న ఇన్కార్ సంస్థ ప్రాంగణంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అక్రమాలకు పాల్పడిన కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై పారిశ్రామిక విధానంపై మాట్లాడటం సిగ్గుచేటని తెలిపారు. టీజీఐఐసీ భూముల్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ పద్ధతిలో 55 ఎకరాల పరిశ్రమ భూమిలో 4 వేల అపార్ట్‌మెంట్లకు ఇన్కార్ అనే సంస్థకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. 2020లో కేటీఆర్ హెచ్ఎండీఏ చట్టాలను ఉల్లంఘించారని, 2023లో ఎన్నికల ముందు ఇన్కార్ సంస్థకు ఎన్‌వోసీ ఇచ్చారన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మతీన్, రవి ముదిరాజ్, సాయిలు, సతీష్, రాజు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



మయూరినగర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేష్

రామచంద్రాపురం టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరవుతున్నాయని కార్పొరేటర్ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీలో రూ.32 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ దివ్య, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాజుగౌడ్, రమేశ్, చక్రవర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

జిన్నారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో మూడు రోజులపాటు మెదక్ పట్టణంలో జరిగే మహాసభల సందర్భంగా కొడకంచి డెక్కన్ ఆటో, కాజిపల్లి టీఐడీసీ పరిశ్రమల వద్ద జెండాలను ఆవిష్కరించారు. నూతన లేబర్ కోడ్‌ల రద్దు, కార్మికుల హక్కుల సంరక్షణ కోసం సీఐటీయూ పోరుబాట చేపట్టనుందని సంఘం నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, ప్రభాకర్, శ్రీరాములు, శ్రీనివాస్, నవీన్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వరకూ రద్దీ

(5వ పేజీ తరువాయి)

మండల కేంద్రంలో 18 గ్రామపంచాయతీలకు ఒకేచోట 6 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో గందరగోళం నెలకొంది. సాయంత్రం 5 గంటలు దాటినా వందలాది మంది నామినేషన్లు వేయడానికి వేచిఉన్నారు. చంటిపిల్లల తల్లులు ఇబ్బందిపడ్డారు.

మెదక్ జిల్లా పరిధిలో..

వెల్దుర్తి/చిలప్‌చెడ్/శివ్వంపేట/కౌల్దారం/కౌడిపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూడో దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రశాంత ముగిసింది. వెల్దుర్తి మండలంలో 23 సర్పంచ్ స్థానాలకు 138 మంది, 200 వార్డులకు 436 మంది లబ్యర్థులు నామినేషన్లు వేసినట్లు అధికారులు వెల్లడించారు. వెల్దుర్తి మండలంలోని చర్లపల్లి, శంశిరెడ్డిపల్లి గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. చర్లపల్లి లంబడి అరుణ, శంశిరెడ్డిపల్లిలో బానోత్ గణేష్ సర్పంచ్ స్థానాలకు, వార్డు సభ్యుల స్థానాలకు ఒకొక్కరే అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చిలప్‌చెడ్ మండలంలో 19 సర్పంచ్ స్థానాలకు 111, 156 వార్డు మెంబర్లకు 348 నామినేషన్లు వచినట్లు అధికారులు తెలిపారు. ఇందులో చివరి రోజు సర్పంచ్‌కు 54, వార్డు మెంబర్లు 123 నామినేషన్లు వచినట్లు వెల్లడించారు. శివ్వంపేట, కౌల్దారం, కౌడిపల్లి, నర్సాపూర్ మండలాల్లోనూ పెద్దసంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన అభ్యర్థి భారీ కార్ల ర్యాలీతో తరలివచ్చి నామినేసన్ దాఖలు చేశారు.



నాగల్‌గిద్దలో కలశాల ఊరేగింపులో మహిళలు



కల్హేర్‌లో కలశాలతో మహిళల ఊరేగింపు..

ఘనంగా దత్త జయంతి



ఝరాసంగం : దత్తగిరి ఆశ్రమంలో ఇనుప శూలాలతో దండకాలు వేస్తున్న యువకుడు

నాగల్‌గిద్ద/ కల్హేర్/ఝరాసంగం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో శుక్రవారం దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు నిండు కలశాలతో తలపై పెట్టుకొని, వారికర్ల భజనలతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా స్థానిక దత్త మందిరం వరకు వెళ్లారు. కార్యక్రమానికి హాజరైన పండరీపూర్‌కు చెందిన అంబాదాస్ మహరాజ్ భక్తులనుద్దేశించి ప్రవచనాలు అందించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. కల్హేర్‌లోని శివాలయ ప్రాంగణంలోని దత్తాత్రేయ ఆలయంలో దత్త జయంతి ఉత్సవాలు ముగిశాయి. శుక్రవారం ఆలయం నుంచి ప్రారంభించిన నీటి కలశాల (దిండి) ఊరేగింపు నిర్వహించారు. ఝరాసంగం మండల పరిధిలోని దత్తగిరి ఆశ్రమంలో దత్త జయంతి నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కర్ణాటకలోని చాంగులేరు గ్రామానికి చెందిన కళాకారులు ఇనుప శూలాలను నోటిలో దించుకుంటూ దండకాలు వేశారు. భక్తులకు ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వరనందగిరి మహారాజ్‌లు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ చేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

శివ్వంపేట, డిసెంబర్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లపల్లితండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. మండల కేంద్రమైన శివ్వంపేటలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, మన్నె నర్సింలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

రామచంద్రాపురం టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెల్లాపూర్ పురపాలక పరిధిలోని ఘన్‌పూర్ గ్రామంలో శుక్రవారం అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు భక్తి పాటలు ఆలపించారు. గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భారతీనగర్, పటాన్‌చెరు కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకుడు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, సాయిచంద్రారెడ్డి, కుమార్‌గౌడ్, దేవరాజుగౌడ్, నర్రా భిక్షపతి తదితరులు హాజరయ్యారు.